## క్లుప్తంగా

### చక్రధరరావు వర్ధంతి



ఆటో యూనియన్ సభ్యులకు టీ షర్టులు అందజేస్తున్న చిన్నయ్యదొర

సామర్లకోట: భారత మాత సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొరకపూడి చక్రధరరావు వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి సంస్థ అధ్యక్షుడు గొరకపూడి చిన్నయ్యదొర పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలకు గుర్తుగా ఆటో యూనియన్ సభ్యులకు టీ షర్టులు పంపిణీ చేశారు.

### హామీలు నెరవేరుస్తాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజప్ప

సామర్లకోట: ప్రజలకిచ్చిన ప్రతి హామీని నియోజకవర్గ పరిధిలో అమలు చేస్తామని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పెద్దాపురంలోని టీడీపీ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన మినీ మహానాడుకు ఆయన అధ్యక్షత వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, కాండ్రకోటలో బ్రిడ్జి నిర్మాణంతో పాటు, అసంపూర్తిగా ఉన్న కల్యాణ మండపాలను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ప్రతి శుక్రవారం అచ్చంపేటలోని తన స్వగృహంలో గ్రీవెన్స్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు బోళ్ల వెంకటరమణ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### సామర్లకోట అధికారులు

| | |
|---|---|
| **మున్సిపాలిటీ** | |
| మున్సిపల్ కమిషనర్ | 98499 05808 |
| మున్సిపల్ మేనేజర్ | 98499 07118 |
| మున్సిపల్ డీఈ | 96769 68282 |
| మున్సిపల్ ఏఈ | 98499 07122 |
| మున్సిపల్ ఆర్వో | 98499 07120 |
| మున్సిపల్ ఆర్ఐ | 90146 00920 |
| మున్సిపల్ టీపీఓ | 98499 07123 |
| శానిటరీ ఇన్‌స్పెక్టర్ | 77024 48282 |
| అకౌంట్స్ ఆఫీసర్ | 98499 02447 |
| **ప్రభుత్వాస్పత్రి** | |
| సూపరింటెండెంట్ | 80082 88125 |
| పశు సంవర్ధక శాఖ ఏడీ | 94418 60299 |
| తహసీల్దార్ | 98499 03876 |
| ఎంఈఓ-1 | 85558 71069 |
| ఎంఈఓ-2 | 94410 73418 |
| ట్రాన్స్‌కో ఏడీఈ | 94408 12600 |
| ట్రాన్స్‌కో ఏఈ | 94408 12634 |
| ట్రాన్స్‌కో ఏఈ రూరల్ | 94408 12686 |

### కొత్తపల్లి మండల అధికారులు

| | |
|---|---|
| తహసీల్దార్ | 91542 47464 |
| ఎంపీడీఓ | 94401 13090 |
| ఇంజినీర్ | 99890 78030 |
| ఎలక్ట్రికల్ ఏఈ | 94408 12642 |
| హౌసింగ్ ఏఈ | 70939 30455 |
| ఈఓపీఆర్డీ | 99489 27333 |
| ఉపాధి హామీ పథకం ఏపీఓ | 83744 46378 |
| డ్వాక్రా ఏపీఎం | 89788 81622 |
| ఎస్సై | 94409 00752 |
| సీఐ పిఠాపురం | 94407 96523 |
| వ్యవసాయ శాఖ ఏఓ | 83310 56594 |
| కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్ | 99890 69546 |
| నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్ | 98497 28671 |
| కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్ | 92466 90633 |
| ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ | 89858 28380 |
| ఎంఈఓ | 92467 34465 |
| ఐసీడీఎస్ సీడీపీఓ | 94408 14692 |
| ఇరిగేషన్ జేఈ | 83310 75078 |
| **గ్రామ రెవెన్యూ అధికారులు** | |
| అమీనాబాద్-1 | 7386077149 |
| అమీనాబాద్-2 | 7780567256 |
| గోర్స | 9849656965 |
| ఇసుకపల్లి | 9849731604 |
| కొమరగిరి-1 | 9704528158 |
| కొమరగిరి-2 | 9502081478 |
| కొండెవరం-1,2 | 9292353211 |
| అమరవల్లి | 9603221139 |
| కొత్తపల్లి | 99517307454 |
| కుతుకుడుమిల్లి | 7382541185 |
| మూలపేట | 8520884631 |
| నాగులపల్లి-1,2 | 9573988008 |
| పొన్నాడ-1 | 9182201374 |
| పొన్నాడ-2 | 8179709758 |
| రమణక్కపేట | 9603219368 |
| శ్రీరాంపురం | 9603219368 |
| ఉప్పాడ-1 | 9959218940 |
| ఉప్పాడ-2, 3 | 7901016867 |
| ఉప్పాడ-4 | 9866866439 |
| వాకతిప్ప | 9533535365 |
| యండపల్లి-1 | 9398426606 |
| యండపల్లి-2 | 9573252965 |
| **గ్రామ సచివాలయం** | |
| ఉప్పాడ- 1 | 9951422177 |
| ఉప్పాడ-2 | 6304179606 |
| ఉప్పాడ-3 | 6976476445 |
| ఉప్పాడ-4 | 9494464562 |
| కొత్తపల్లి | 9949470886 |
| కొమరగిరి-1,2 | 9492143912 |
| రమణక్కపేట | 8185994997 |
| శ్రీరాంపురం | 8185994997 |
| కొండెవరం-1 | 9492834413 |
| కొండెవరం-2 | 8886384494 |
| మూలపేట | 9133666825 |
| నాగులపల్లి-1,2 | 9493288248 |
| అమీనాబాద్ -1 | 8555818794 |

# రుచి అదరహో.. ధర బెదరహో..

- సామాన్యులకు అందని మామిడి పండ్లు
- మగ్గించేందుకు రసాయనాల వినియోగం
- ఎగుమతులతో స్థానిక మార్కెట్‌లో కొరత



సామర్లకోట మఠం సెంటర్‌లో మామిడి పండ్లను విక్రయిస్తున్న వ్యాపారులు



రసాయనాల ప్రభావంతో కుళ్లిన మామిడి పండ్లు

సామర్లకోట: వేసవి కాలం వచ్చిందంటే చాలు.. అంతా మామిడి పండ్ల వైపే చూస్తారు. ప్రస్తుతం సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందని ద్రాక్ష చందంగానే ఉన్నాయి మామిడి పండ్ల ధరలు పరికిస్తే. మామిడి రుచి ఎంత మధురంగా ఉంటుందో.. ధరలు కూడా అంత చేదుగా ఉన్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. మామిడి పూత తగ్గడం, పూత ఉన్న సమయంలో మంచు కురియడంతో దిగుబడి గణనీయంగా తగ్గింది. మామిడి పండ్ల ఎగుమతులకు డిమాండ్ పెరగడంతో స్థానికంగా మామిడి పండ్ల కొరత ఏర్పడింది. దాంతో ప్రజలకు మామిడి పండ్ల కొరతకు డిమాండ్ ఏర్పడింది.

**ప్రస్తుత పరిస్థితి ఇలా..**

తుని, తొండంగి, కోటపాడు, రాజానగరం, నందరాడ, కాట్రావులపల్లి, సూరంపాలెం, రామేశ్వరంపేట తదితర ప్రాంతాల్లోని మామిడి తోటల నుంచి పండ్లను కొనుగోలు చేసి నియోజకవర్గంలో విక్రయాలు చేస్తున్నారు. పూర్వపు జిల్లా పరిధిలో దాదాపు 20 వేల ఎకరాల్లో మామిడి సాగు జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో పాటు రైతుల పొలాల్లో చేల గట్లపై మామిడి చెట్లను పెంపకం చేపట్టారు. రైతులు మామిడి తోటలను లీజుకివ్వడంతో, దళారులు ఎనలేని లాభాలు ఆర్జిస్తున్నారని చర్చించుకుంటున్నారు. రైతులు, వినియోగదారులకు మాత్రం మొండిచేయి మిగులుతుంది. గతేడాది రూ.100 ఉన్న డజను మామిడి పండ్లు పరిమాణాన్ని బట్టి ప్రస్తుతం రూ.200 నుంచి రూ.300కు విక్రయిస్తున్నారు. మామిడిలో చెరకు రసాలు, బంగినపల్లి, పంచదారకల్తీ వంటి రకాలు ఎక్కువగా అమ్మకాలు జరుగుతాయి. ధరలు గణనీయంగా పెరగడంతో.. విక్రయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని వ్యాపార వర్గాల ఆవేదన.

**రసాయనాల వాడకంతో..**

చెట్లకు పండిన పండ్లు, గడ్డితో కావు వేసి పండించిన పండ్లు ఎంతో రుచికరంగా ఉంటాయి. మామిడి పండ్లలో అనేక పోషకాలుండటంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. మామిడి పండ్లను నీటిలో నానబెట్టి తింటే మంచి ఫలితాలుంటాయని పెద్దలు చెబుతారు. మామిడి పండ్లతో గుండె సమస్యలకు చెక్ పెట్టవచ్చు. మామిడి పండ్లను ఆకర్షించేలా కనిపించడానికి రసాయనాలను వాడుతున్నారు. దాంతో లేత మామిడికాయలు కూడా మంచి రంగు వస్తున్నాయి. ఇలాంటి పండ్లలో ఆరోగ్యానికి హాని తప్పదని వైద్య నిపుణులూ హెచ్చరిస్తున్నారు. ఇటువంటి పండ్లను ఒక రోజుకు మించి నిల్వ చేస్తే కుళ్లిపోతున్నాయని కొనుగోలుదారులు గగ్గోలు పెడుతున్నారు. పండ్లకు రసాయనాల వాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

### ఎగుమతులతో పెరుగుతున్న ధరలు



ఇటీవల కాలంలో మామిడి జ్యూస్‌తో డ్రింకులకు డిమాండ్ పెరిగింది. దాంతో టన్ను రూ.60 వేల నుంచి రూ.70 వేలకు కొనుగోలు చేస్తున్నారు. దాంతో చిరు వ్యాపారులకు మామిడి పండ్లు దొరకని పరిస్థితి ఏర్పడింది. గత 20 ఏళ్లుగా మామిడి వ్యాపారంపై జీవిస్తున్నాం. సీజన్‌లో ఇదే వ్యాపారం చేస్తుంటాం. మల్లిసాల, తుని, సూరంపాలెం, రామేశంపేటలో రైతుల నుంచి సరకు కొనుగోలు చేసి అమ్ముతుంటాం.

– గంపా శివ, మామిడి పండ్ల వ్యాపారి, సామర్లకోట

### రంగు కోసం రసాయనాల వాడకం



పండ్లకు ఆకర్షణీయమైన రంగు కోసం వ్యాపారులు రసాయనాలు వినియోగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికే అరటి పండ్లకు రంగు రావడానికి విచ్చలవిడిగా రసాయనాలు వాడుతున్నారు. అదేవిధంగా లేత మామిడి కాయలు పసుపు రంగులో కనిపించేలా రసాయనాలు వాడుతున్నారు. దాంతో ఆరోగ్యానికి హాని కలుగుతోంది. దీనివల్ల మార్కెట్‌లో మామిడి పండ్ల కొనుగోలు తగ్గింది. మామిడి పండ్లు తినాలనుకునేవారు తోటల వద్దకెళ్లి కొనుగోలు చేసుకుంటున్నారు.

– ఆవాల లక్ష్మీనారాయణ, రాష్ట్ర అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ అయ్యారక సంఘం, సామర్లకోట

### పేకాట శిబిరంపై దాడి

సామర్లకోట: పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామంలో పేకాట శిబిరంపై దాడి చేసినట్లు ఎస్సై మౌనిక ఆదివారం తెలిపారు. గ్రామస్తుల నుంచి వచ్చిన సమాచారం మేరకు పేకాట శిబిరంపై దాడి చేసి, రూ.6,420 నగదు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### వ్యాక్సిన్‌తో హెచ్ఐవీ నియంత్రణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ సత్యనారాయణ

కాకినాడ రూరల్: శాస్త్రవేత్తల కృషి ఫలితంగా అందుబాటులోకి వచ్చిన హెచ్ఐవీ వ్యాక్సిన్ వినియోగంతో వ్యాధిగ్రస్తులకు ఎయిడ్స్ అదుపులోకి వస్తుందని ఐడీఏ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ అన్నారు. హెచ్ఐవీ వ్యాక్సిన్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల మంది హెచ్ఐవీతో కాలం వెళ్లదీస్తుండగా, 1.3 మిలియన్ల కొత్త ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయని వివరించారు. కౌమార దశలో 80 వేల మంది పిల్లలు హెచ్ఐవీతో జీవిస్తున్నారన్నారు, అంతర్జాతీయ ఆర్థిక సహకారంతో అధిక మొత్తం నిధులు వెచ్చించి హెచ్ఐవీ వ్యాక్సిన్‌ను కనుగొన్నారని చెప్పారు. రోగ నిరోధక కణాల్లోకి హెచ్ఐవీ వైరస్ ప్రవేశించకుండా ఈ వ్యాక్సిన్ నిరోధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు అడబాల రత్నప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, కర్నాసుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీపై అవగాహన ర్యాలీ



పెద్దాపురంలో కొవ్వొత్తులు పట్టుకుని మానవహారం నిర్వహిస్తున్న సభ్యులు

సామర్లకోట: సమాజాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి హెచ్ఐవీపై అవగాహన కల్పించేందుకు పెద్దాపురం సామాజిక ఆరోగ్య కేంద్రం, రాష్ట్ర ఎయిడ్స్ నిర్మూలన సంస్థ, జిల్లా ఎయిడ్స్ క్లస్టర్ సంయుక్తాధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక సంత మార్కెట్‌లో వీధి నాటిక ప్రదర్శించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కన్వీనర్ బి.శ్రీనివాసు, వైజ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు బి.మల్లేశ్వరి, ప్రాజెక్టు డైరెక్టర్ జయ, మేనేజర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# 'రియల్'లో అవగాహన సదస్సులు అవసరం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ మురళీకృష్ణ

- జేఎన్‌టీయూకే ప్రొఫెసర్ మురళీకృష్ణ

బోట్‌క్లబ్: రోజురోజుకూ భవన నిర్మాణ, లేఅవుట్ అభివృద్ధి ప్రాజెక్టులు కుంటుపడుతున్న తరుణంలో రియల్ ఎస్టేట్ రంగాల్లో ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు నారెడ్కో వంటి సంస్థలు బిల్డర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలని జేఎన్‌టీయూకే ప్రొఫెసర్ కేవీఎస్‌జీ మురళీకృష్ణ అన్నారు. స్థానిక జేఎన్‌టీయూకేలో ఆదివారం నారెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్–ఖర్చు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. రోజురోజుకూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిల్డర్లు ఒకరికొకరు పోటీ పడి, రేట్ల విషయంలో రాజీపడి నష్టాల బారిన పడుతున్నారన్నారు. నారెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధరరావు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాలకు లాభం చేకూర్చేలా తీసుకొస్తున్న నూతన చట్టాలపై సభ్యులకు అవగాహన అవసరమన్నారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు నిర్వహణ–ప్రాజెక్టు విజయవంతం చేయడం, ప్రాజెక్టు ఖర్చులపై నారెడ్కో కాకినాడ చాప్టర్ అధ్యక్షుడు పేర్ల వెంకట వేణుగోపాలరావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో నారెడ్కో సెక్రటరీ ఉపేష్, ట్రెజరర్ నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ దండెం రామకృష్ణ, ఉపాధ్యక్షులు వీవీ రమణమూర్తి పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



సంత మార్కెట్ వద్ద నాలుగు రోడ్ల కూడలి

సామర్లకోట: పట్టణంలోని సంతమార్కెట్ కూడలి ప్రదేశంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. సంత మార్కెట్ నుంచి పోలీసు స్టేషన్, సీహెచ్‌సీ నుంచి పాత తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే నాలుగు రోడ్ల కూడలి ప్రదేశాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆయా మార్గాలు సీసీ రోడ్లు కావడంతో వాహన చోదకులు వేగంగా రాకపోకలు సాగిస్తున్నారని, దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఎమ్మార్పీఎస్ నాయకుడు దూలపల్లి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు స్టేషన్ వైపు నుంచి వచ్చే వాహనాలకు పాత తహసీల్దార్ కార్యాలయం రోడ్డు నుంచి వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో, తరచూ వాహనాలు ఢీకొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీనికితోడు కోట్లమ్మ చెరువు వద్ద పాత తహసీల్దార్ కార్యాలయ రోడ్డులో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం వల్ల కొనుగోలుదారులు తమ వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తోంది. సంత మార్కెట్ ప్రదేశంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉండగా, రోడ్డు మార్జిన్‌లో ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం ప్రమాదాలకు నిలయంగా మారిందనే విమర్శలున్నాయి. కూరగాయల దుకాణాలను రోడ్డు మార్జిన్ నుంచి తొలగించి, సంత మార్కెట్‌లో ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసుకునేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. కూరగాయల షాపులపై అనేక పర్యాయాలు కౌన్సిల్ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా మున్సిపల్ అధికారులు స్పందించలేదని కౌన్సిలర్ నేతల హరిబాబు ఆరోపించారు.

### రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి



తుని: బయ్యవరం–నరసింగపల్లి మధ్యలో తుని నుంచి విశాఖపట్నం వైపు వెళుతున్న రైలు నుంచి 30 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి జారి పడి మృతి చెందాడని స్థానిక జీఆర్పీ ఎస్సై జి.శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం తమకు అందిన సమాచారంతో స్థానిక జీఆర్పీ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆయన వివరాల మేరకు, మృతుడికి సంబంధించిన వివరాలు తెలియలేదు. నీలం రంగు టీషర్ట్‌పై దాల్మియా సిమెంట్ లేబుల్ ఉంది. నలుపు రంగు జీన్ ప్యాంటును మృతుడు ధరించి ఉన్నాడు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# సరస్వతీ పుష్కరాలకు బస్సు సర్వీసు

తుని: తెలంగాణా రాష్ట్రం కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాలకు తుని నుంచి ఈ నెల 23వ తేదీన బస్సు నడుపుతున్నామని తుని డిపో మేనేజరు కిరణ్‌కుమార్ ఆదివారం తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సు 23న బయలుదేరి 26న తిరిగి తుని చేరుకుంటుందన్నారు. టికెట్ ధర రూ.2700 నిర్ణయించామన్నారు. టూర్‌లో వరంగల్ భద్రకాళీ మాత, వేములవాడ రాజరాజేశ్వరి అమ్మవారు, కొండగట్టు ఆంజనేయస్వామి, ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహ స్వామి, కాళేశ్వరం మహా కాళేశ్వరుడు, సరస్వతీ పుష్కర స్నానం, రామప్పలోని రామప్ప ఆలయ దర్శనం ఉంటుందన్నారు. రూమ్ అద్దె యాత్రీకులు భరించాలన్నారు. మరిన్ని వివరాలకు 85550 58080, 90633 66433, 73829 13016 నంబర్లను సంప్రదించాలని కోరారు.

గోకవరం: గోదావరి ప్రాణహిత సరస్వతీ నదుల త్రివేణి సంగమ స్థానమైన కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు ఏపీఎస్ ఆర్టీసీ గోకవరం డిపో నుంచి ప్రత్యేకంగా బస్సులు నడుపుతున్నట్టు డిపో మేనేజర్ సుచరిత మార్గరెట్ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు యాత్రికుల సౌకర్యార్థం గోకవరం డిపో నుంచి ఈనెల 21వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు సూపర్ లగ్జరీ సర్వీస్‌తో బస్సు సర్వీసు నడుపుతున్నామని, ఈ బస్సు కాళేశ్వరం, కొండగట్టు, వేములవాడ, వరంగల్ వేయి స్తంభాల ఆలయం, భద్రకాళీ అమ్మవారి ఆలయం, రామప్ప ఆలయాల సందర్శన ఉంటుందన్నారు. టిక్కెట్టు ధర ఒక్కొక్కరికీ రూ.2,200గా నిర్ణయించామని తెలిపారు. వివరాలకు 73829 10258, 73829 10321 నంబర్లను సంప్రదించాలన్నారు.

# కూల్ అవ్వాల్సిందే..

- వామ్మో.. వడగాడ్పులు, ఉక్కపోత
- వేడిమిని తట్టుకోలేకపోతున్న జనం
- ఏసీలు, కూలర్లకు పెరిగిన గిరాకీ
- దుకాణాలకు కొనుగోలుదార్ల క్యూ



షోరూమ్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఏసీలు

బోట్‌క్లబ్: భానుడి భగభగలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాకినాడ నగరంలో రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ప్రజలు వేడితాపానికి తట్టుకోలేకపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచి ఇంటిలో ఫ్యాన్లు వేసుకున్నా వేడిగాలులతో అల్లాడుతున్నారు. కుళాయిలు నుంచి వచ్చే నీరు కూడా వేడిగా ఉండడంతో ప్రజలు రిఫ్రిజిరేటర్లను భారీగా కొనుగోలు చేస్తున్నారు. వేడిగాలులు, ఉక్కపోత కారణంగా ప్రజలు ఏసీల కోసం షోరూమ్‌లకు క్యూలు కడుతున్నారు.

నగరంలో ఆదివారం 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వారం రోజులుగా 36, 37 డిగ్రీలు తగ్గకుండా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేడి గాలులు తక్కువగా ఉన్నా.. ఉక్కపోత చాలా ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఏసీలు కొనేందుకు పరుగులు పెడుతున్నారు. ఏసీలు కొనలేని పేదలు మాత్రం కూలర్లను కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం ఏసీలు, కూలర్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతుండడంతో.. నగరంలోని పలు దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. ఒక్కసారిగా కొనుగోలుదారులు ఎగబడడంతో.. షాపుల యజమానులు అదనుచూసి ఏసీలు, కూలర్లు, రిఫ్రిజిరేటర్ల రేట్లు కూడా పెంచుతున్నారు. దీపం ఉండగా ఇల్లు చక్కబెట్టుకోవాలన్న చందంగా, డిమాండ్ ఉండడంతో రేట్లు గణనీయంగా పెంచుతున్నారు. ఎండాకాలంలో ఫుల్‌గా స్టాక్ పెట్టుకున్నా.. డిమాండ్ ఉండడంతో అధిక రేట్లకు విక్రయించేందుకు స్టాక్ లేదని కొందరు వ్యాపారులు ఇదే అదనుగా దోచుకుంటున్నారు.

**పెరిగిన విక్రయాలు**

కాకినాడ నగరంలో 12 పెద్ద షోరూమ్‌లు, 45కి పైగా చిన్న ఏసీ షోరూమ్‌లు ఉన్నాయి. పెద్ద షోరూమ్‌లో ప్రతి రోజు 15 నుంచి 20 వరకూ ఏసీలు, చిన్న షోరూమ్‌లో 10 నుంచి 15 వరకూ ఏసీలు అమ్ముడవుతున్నాయంటే, ప్రస్తుతం ఎండ వేడి ఎలా ఉందో వేరే చెప్పనవరం లేదు. ఈ నెల తొలి వారంలో కాకినాడ నగరంలోని అన్ని షోరూమ్‌లో కలిపి 100 నుంచి 120 ఏసీలు మాత్రమే విక్రయించేవారు. ప్రస్తుతం 500 నుంచి 600 ఏసీలు విక్రయిస్తున్నట్టు వ్యాపార వర్గాలు పేర్కొన్నాయి.

**ఈ ఏడాది తక్కువే!**

గత ఏడాది కాకినాడ నగరంలో 38 నుంచి 41 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు కావడంతో ప్రజలు అధికంగా ఏసీలు, కూలర్లు కొనుగోలు చేశారు. ప్రస్తుతం మే నెల మొదటి వారంలో వర్షాలు పడడంతో.. గత ఏడాదితో పోల్చితే ఈసారి అమ్మకాలు తగ్గాయని పలువురు షోరూం యజమానులు చెబుతున్నారు.

**మధ్య తరగతి ప్రజలు సైతం..**

ఒక్కప్పుడు ధనవంతులు మాత్రమే ఏసీలు కొనుగోలు చేసేవారు. ప్రస్తుతం సులభ వాయిదా పద్ధతులు షోరూమ్‌ల్లో అందుబాటులో ఉండడంతో సాధారణ, మధ్య తరగతి ప్రజలు సైతం ఏసీలు కొనుగోలు చేస్తున్నారు. దీంతో విక్రయాలు అనుకున్న దానికన్నా ఎక్కువగా ఉండడంతో షోరూమ్ యజమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ నగరంలో సుమారు ఐదు లక్షల మంది జనాభా ఉన్నారు. కాకినాడ రూరల్‌లో మూడు లక్షలకు పైగా జనాభా ఉన్నారు. వీరిలో 30 శాతం మంది మాత్రమే ప్రస్తుతం ఏసీ వినియోగిస్తున్నారు. మిగిలిన 70లో 50 శాతం మంది కేవలం కూలర్లతో సరిపుచ్చుకొంటున్నారు.

**టెక్నీషియన్లకు డిమాండ్**

వేలాది రూపాయలు పెట్టి ఏసీ కొనుగోలు చేసిన వాటిని ఏసీ టెక్నీషియన్లే వచ్చి ఇంటి వద్ద బిగించాలి. రోజుకు వందల కొద్దీ ఏసీలు విక్రయిస్తున్న షోరూమ్ యజమానులు వాటిని బిగించేందుకు టెక్నీషియన్లు దొరక్కపోవడంతో తలలు పట్టుకొంటున్నారు. ఏసీలు కొనుగోలు చేసిన వారు ఈరోజే ఏసీ బిగించాలని పట్టుబట్టడంతో ఏసీ టెక్నీషియన్లకు గిరాకీ పెరిగింది. సాధారణ రోజుల్లో టెన్నీషియన్‌కు రూ.500 ఇస్తే.. ప్రస్తుతం రూ.వెయ్యి డిమాండ్ చేస్తున్నారు.

### వేడిని తట్టుకోలేకపోతున్నాం



ఈ ఏడాది ఏసీ కొనుగోలు చేద్దామనుకున్నాను. కానీ డబ్బు చాలకపోవడంతో వచ్చే ఏడాది కొందామనుకున్నాను. ఈమధ్య వేడిగాలులు ఎక్కువయ్యాయి. ప్రైవేటు కంపెనీలో పనిచేస్తాను. రాత్రి ఇంటికొచ్చి పడుకున్నా ఫ్యాన్ గాలి వేడిగా రావడం, ఉక్కపోత కారణంగా నిద్ర పట్టడం లేదు. తప్పని పరిస్థితుల్లో ఫైనాన్స్‌పై ఏసీ కొనుగోలు చేశాను.

– గొల్లపల్లి శివ, కాకినాడ

### డిమాండ్ బాగుంది

గత వారంలో వర్షం కురవడంతో అమ్మకాలు బాగా తగ్గిపోయాయి. ప్రస్తుతం ఎండలు, ఉక్కపోత కారణంగా ఏసీలు, రిఫ్రిజిరేటర్లు సైతం బాగానే అమ్ముడవుతున్నాయి. చేతిలో డబ్బు లేకపోయినా, ఫైనాన్స్ సదుపాయం ఉండడంతో వినియోగదారులు ఏసీలు, కూలర్లు కొనుగోలు చేసే వెళుతున్నారు.

– వి.శ్రీనివాస్, మేనేజర్, ఏసీల షోరూం

### విద్యా వ్యవస్థ ఘనత మనదే..



ప్రసంగిస్తున్న కాశీభొట్ల సత్యనారాయణ

బోట్‌క్లబ్: దేశంలో మొట్టమొదటి రిగా విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసి, విద్యా వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేశామని ప్రముఖ సాహితీవేత్త కాశీభొట్ల సత్యనారాయణ తెలిపారు. అచ్యుతాపురం గేటు సమీపంలోని సరస్వతీ విజ్ఞాన వేదికలో ఆదివారం ఆస్వాదన సాహితీ సమితి ఆధ్వరంలో ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. సమితి వ్యవస్థాపకులు గొట్టుముక్కల వేంకట సత్యనరసింహశాస్త్రి మాట్లాడుతూ, లోకంలో ఉన్న విషయాలన్నీ పురాణాల్లో ఉన్నాయని, లోకంలో లేనివి పురాణాల్లో లేవన్నారు. భారతరామాయణభాగవతాలు, శ్రీదేవీ భాగవత పురాణంలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా శ్రీదేవీ భాగవతాన్ని కాశీభొట్ల విశ్లేషణ చేశారు. నైమిషారణ్యం, నలందా తక్షశిల విశ్వవిద్యాలయాల వైభవాన్ని చెబుతూ, రుషులు కులపతులన్నారు. ఆనాటి ప్రముఖులు సూత మహర్షి తదితరులతో ముడిపడిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష శాస్త్ర పండితులు సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి, గిడుగు వేంకటాచలపతి, నిట్ల సత్యనారాయణ మూర్తి, నేతి వెంకటరమణ, పెండ్యాల హృషికేష్ శర్మ, సాహితీ ప్రియులు, పండితులు పాల్గొన్నారు.